సూర్యాపేటలోని వేదాంత భజన మందిరంలో పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

క్రోధి నామ సంవత్సరంలో శుభం కలుగాలి

- ప్రకృతి కరుణించి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి
- ఉగాది వేడుకల్లో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 9 : తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ మొదలు కొని క్రోధి నామ సంవత్సరమంతా ప్రజలకు శుభం కలుగాలని, ప్రకృతి కరుణించి సుఖసంతోషాలతో జీవించాలని, ఈ ఏడాది అన్ని రంగాలు అభివృద్ధి చెందాలని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ఉగాది పచ్చడి స్వయంగా కలిపి వేడుకలను సంబురంగా నిర్వహించారు. అనంతరం ఆయనతో పాటు కుటుంబ సభ్యులకు వేద పండితులు ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గత పదేండ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, రాష్ట్రాన్ని యావత్ దేశానికే ఆదర్శంగా నిలిపారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఈ క్రోధి నామ సంవత్సరంలోనూ మరింత అభివృద్ధి చెందాలని కోరారు. కేసీఆర్ పాలనలో నిరంతర విద్యుత్, పుష్కలంగా నీరందడంతో పాడి పంటలు సంమృద్ధిగా పండి రైతుల కండ్లల్లో ఆనందం వెల్లి విరిసిందన్నారు. ఈ ఏడాది కూడా ప్రకృతి కరుణించి వర్షాలు సకాలంలో కురిసి పాడి పంటలతో అంతా సందోషంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో వెనుకబడిన ఉమ్మడి నల్లగొండ జిల్లాను వేలాది కోట్లతో ఎంతలా అభివృద్ధి చేసుకున్నామో ప్రజలంతా ఎప్పటికీ మర్చిపోలేరని పేర్కొన్నారు. అన్ని రంగాల అభివృద్ధితో పాటు ఆధ్యాత్మికతకు పెద్దపీట వేసిన ఘనత కూడా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న దేవాలయాలకు పూర్వ వైభవం తీసుకువచ్చి.. యాదాద్రిని అద్భుత క్షేత్రంగా తీర్చిదిద్దిన గొప్ప ఆధ్యాత్మిక వేత్తగా కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. పండుగ శుభాకాంక్షలు తెలిపేందుకు జిల్లా వ్యాప్తంగా తరలి వచ్చిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు మంత్రి ఉగాది పచ్చడి అందించారు. అనంతరం వారంతా శాలువా, బొకేలతో పెద్ద ఎత్తున ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, ఎంపీపీ నెమ్మాది భిక్షం, జడ్పీటీసీ జీడి భిక్షం, నాయకులు ఉప్పల ఆనంద్, మొరిశెట్టి శ్రీను, సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు, తాహేర్ పాషా, బాషా, చింతలపాటి భరత్, బైరు వెంకన్న, కక్కిరేణి నాగయ్య, పలస వెంకన్న, మద్ది శ్రీనివాస్, అంగిరేకుల నాగార్జున, ముదిరెడ్డి అనీల్‌రెడ్డి, బత్తుల జానీ, సుంకరి రమేశ్ పాల్గొన్నారు.

పంచాంగ శ్రవణం

సాయంత్రం సూర్యాపేటలోని వేదాంత భజన మందిరంలో నిర్వహించిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రమూర్తి శంకరమూర్తి ఆధ్వర్యంలో భక్తులకు పంచాంగ శ్రవణం వినిపించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్‌రావు, నకిరెకంటి రాజశేకర్ పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

సూర్యాపేటలోని రామలింగేశ్వరాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

బొడ్రాయిబజార్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో ప్రజలు మంగళవారం ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. పట్టణంలోని అన్నపూర్ణ సహిత విశ్వనాథస్వామి దేవాలయం, రామలింగేశ్వరాలయం, సాయిబాబా దేవాలయాల్లో అర్చకులు వలివేటి వీరభద్రశర్మ, రెంటాల సతీశ్‌శర్మ, వలివేటి విశ్వేశ్వరశర్మ పంచాంగ శ్రవణం చేశారు. కార్యక్రమంలో సాయిబాబా దేవాలయ కమిటీ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, సహాయ అర్చకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది వేడుకలు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- పంచాంగ శ్రవణం చేసిన వేద పండితులు

మేళ్లచెర్వు, ఏప్రిల్ 9 : క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలను మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకొన్నారు. ప్రజలు ఉదయమే ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. షడ్రూచులతో కూడిన ఉగాది పచ్చడిని తయారు చేసి కుటుంబ సభ్యులతో పాటు ఇతరులకు పంపిణీ చేశారు. ఇండ్లను మామిడి తోరణాలతో అలంకరించారు. ఆలయాల్లో సాయంత్రం అర్చకులు పంచాంగ శ్రవణం నిర్వహించి, రాశి ఫలాలను తెలిపారు. మేళ్లచెర్వులోని వేంకటేశ్వరాలయంలో అర్చకులు నరగిరినాధుని రంగభట్టాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, సోమేశ్వర స్వామి ఆలయంలో కొంకపాక రాధాకృష్ణమూర్తి పంచాంగ శ్రవణం చేశారు. ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కోదాడ పబ్లిక్ క్లబ్‌లో ఉగాది వేడుకలు

కోదాడ, ఏప్రిల్ 9 : క్రోధి నామ సంవత్సరంలో ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నిండాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, పీసీసీ డెలిగేట్ సభ్యుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో క్లబ్ అధ్యక్షుడు గాయం పట్టాభిరెడ్డి, కార్యదర్శి బొల్లు రాంబాబు ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు పంచాంగ పఠనం చేశారు. అనంతరం తెలుగు సంవత్సరాది విశిష్టతను వివరించారు. ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో సభ్యులు వంగవీటి రామారావు, మేకల వెంకట్రావు, నాగార్జున, రావేళ్ల సీతారామయ్య, రామిరెడ్డి, వేనేపల్లి సత్యనారాయణ, చంద్రశేఖర్, వేణుగోపాలరావు, రాబిన్, కారుమంచి సత్యనారాయణ, తోట రంగారావు పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : మండల వ్యాప్తంగా ఉగాది పండుగను ఘనంగా జరుపుకొన్నారు. దేవాలయాల్లో పంచాంగ శ్రావణం నిర్వహించారు. భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరావు, నందుల లక్ష్మీనరసింహశాస్త్రి, అర్చకులు మురళీ కృష్ణమాచార్యులు, గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

నాగారం : మండల కేంద్రంలో జరిగిన ఉగాది వేడుకల్లో ఎంపీపీ కూరం మణి వెంకన్న పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సమేతంగా ఉగాది పచ్చడి తయారు చేశారు చేసి గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాల్లో పంచాంగ శ్రవణం చేశారు. కార్యక్రమంలో ఆకుల బుచ్చిబాబు, పసుపులేటి ప్రేమలత, వెంకటరెడ్డి, లింగయ్య, యాదగిరి, మల్లేశ్, వీరయ్య, పురోహితులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కోదాడ : కోదాడ పబ్లిక్ క్లబ్‌లో పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి, క్లబ్ పాలకవర్గం

మేళ్లచెర్వు : మండల కేంద్రంలోని వేంకటేశ్వరాలయంలో పంచాంగ శవణం నిర్వహిస్తున్న అర్చకులు

గరిడేపల్లి : శివాలయంలో భక్తులకు ఉగాది పచ్చడి అందిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

నేరేడుచర్ల : అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో పంచాంగ శ్రవణం చేస్తున్న అర్చకులు, హాజరైన గ్రామస్తులు



మునగాల : కనకదుర్గ ఆలయంలో పంచాగ శ్రవణంలో పాల్గొన్న గ్రామస్తులు

మోతె : ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న రెడ్‌బుల్స్ యూత్ సభ్యులు

నూతనకల్ : మండలకేంద్రంలో పంచాంగ శ్రవణం చేస్తున్న పురోహితుడు

నాగారం : ఉగాది పచ్చడి తయారు చేస్తున్న ఎంపీపీ కూరం మణి వెంకన్న

నాగారం : మాచిరెడ్డిపల్లిలో పంచాంగ శ్రవణం చేస్తున్న పురోహితుడు

హుజూర్‌నగర్ రూరల్ : బూరుగడ్డలో ఆంజనేయస్వామికి అభిషేకం చేస్తున్న ఈఓ లక్ష్మణ్‌రావు , అర్చకులు హరిశ్ కుమారాచార్యులు, మనోహరాచార్యులు



కోదాడ రూరల్ : తొగర్రాయిలో పంచాంగ శ్రవణం చేస్తున్న అర్చకులు

మట్టపల్లి : నృసింహుడి ఆలయంలో పంచాంగ శ్రవణం చేస్తున్న అర్చకులు

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ ఫాతిహ

కోదాడ రూరల్, ఏప్రిల్ 9: మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులో విధులు నిర్వహించే పారిశుధ్య కార్మికులకు మంగళవారం కౌన్సిలర్ ఎండీ ఫాతిమా ఖాజామెయినొద్దీన్ దుస్తులు పంపిణీ చేశారు. రంజాన్ పండుగ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు దుస్తులు అందించినట్లు ఆమె చెప్పారు. కార్యక్రమంలో పెద్ద మసీదు కమిటీ అధ్యక్షుడు ఎస్‌కే మహ్మద్, కోదాడ మార్కెట్ కమిటీ మాజీ సభ్యులు ఎస్‌కే ఖాజాభాయ్, ఆర్. జనార్దన్, బీఆర్ఎస్ వార్డు కమిటీ అధ్యక్షుడు ఎండీ గౌస్, ఎస్‌కే జలీల్, ఎస్‌కే ముస్తఫా పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311821-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపునూరి: 9182777638

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట



పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట భవాని, మహేశ్

బొడ్రాయిబజార్, ఏప్రిల్ 9 : తమకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని కోరుతూ ప్రేమజంట బుధవారం సూర్యాపేట టౌన్-1 పోలీసులకు వినతిపత్రం అందించారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన డుంగ్రోతు భవానీ, అంతటి మహేశ్ ఒకే కళాశాలలో డీ ఫార్మసీ చదువుతున్నారు. వీరిద్దరూ కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. భవానీ తల్లిదండ్రులు ఆమెకు పెండ్లి సంబంధాలు చూస్తుండడంతో తాను మహేశ్‌నే పెండ్లి చేసుకుంటానని ఆమె తల్లిదండ్రులకు చెప్పింది. అందుకు వారు అంగీకరించారు. కానీ మహేశ్ తల్లిదండ్రులు మాత్రం భవానీతో వివాహానికి అంగీకరించలేదు. దాంతో వారిద్దరు బుధవారం ఉదయం యాదగిరిగుట్టలో వివాహం చేసుకొన్నారు. అనంతరం తమకు రక్షణ కల్పించాలని కోరుతూ పోలీసులను ఆశ్రయించారు. తామిద్దరం ఇష్టపడి పెండ్లి చేసుకున్నామని, ఇందుకు మహేశ్ తల్లిదండ్రులు అంగీకరించడం లేదని, వారి నుంచి రక్షణ కల్పించాలని వినతిపత్రం అందించారు.

లావణ్య కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న పీఆర్‌టీయూ సభ్యులు

ఉపాధ్యాయురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

అర్వపల్లి, ఏప్రిల్ 9 : ఈ నెల 4న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంజనాపురం కాలనీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో జాజిరెడ్డిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల కాంట్రాక్ట్ ఉపాధ్యాయురాలు కలకొట్ల లావణ్య మృతి చెందింది. పీఆర్‌టీయూటీఎస్ సభ్యులు మంగళవారం ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. సంఘం తరపున రూ. 20వేల ఆర్థిక సా యం అందించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మహేశ్, జిల్లా కార్యదర్శి ఎం.రాము, మండల అధ్యక్షుడు డి.మల్లయ్య, ప్రధాన కార్యదర్శి వి.సైదులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి

- బీపీఎం సాయికృష్ణ

మాట్లాడుతున్న బీపీఎం

చివ్వెంల, ఏప్రిల్ 9 : స్థానిక పోస్టాఫీస్‌లో తాను నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని, ఈ విషయమై అధికారులు విచారణ చేపట్టాలని మండల కేంద్రానికి చెందిన బీపీఎం జల్ల సాయికృష్ణ కోరారు. మంగళవారం స్థానిక పోస్టాఫీస్ వద్ద విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల 6న చివ్వెంల పోస్టాఫీస్‌ను మెయిల్ ఓవర్సీస్(ఎంఓ) ముత్తినేని సుధీర్ తనిఖీ చేసి తన దగ్గర నిల్వ ఉన్న రూ. 4.60 లక్షలు రికవరీ చేసుకొని సూర్యాపేట పోస్టాఫీసులో జమ చేసేందుకు తీసుకెళ్లాడని తెలిపారు. ఆ తర్వాత తనకు అనారోగ్యంగా ఉండడంతో పోస్టాఫీసుకు రాలేదని పేర్కొన్నారు. అయితే ఎంఓ తన వద్ద నుంచి తీసుకెళ్లిన డబ్బులను సూర్యాపేట ఐఈఓలో జమ చేయకుండా.. తాను నిధులు దుర్వినియోగానికి పాల్పడినట్లు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఎంఓ సుధీర్ తీసుకెళ్లిన నగదుకు సంబంధించి ఆధారాలున్నాయని తెలిపారు. ఈ విషయమై ఉన్నతాధికారులు విచారణ జరపాలని కోరాడు.

మట్టపల్లి గోశాలకు పశుగ్రాసం అందజేత

గరిడేపల్లి, ఏప్రిల్ 9 : మండల కేంద్రానికి చెందిన కొలిపాక కృష్ణ మట్టపల్లిలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయ గోశాలకు మంగళవారం ట్రాక్టర్ గడ్డిని అందించారు. కార్యక్రమంలో గ్రామ పురోహితుడు కృష్ణశాస్త్రి, కొలిపాక వెంకన్న, నాగయ్య, శ్రీనివాస్, పుల్లయ్య, వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

- సీఐ చరమందరాజు

హుజూర్‌నగర్‌లో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఐ చరమందరాజు

హుజూర్‌నగర్, ఏప్రిల్ 9 : ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు అన్నారు. గోపాలపురం గ్రామానికి చెందిన అపరంజి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రహదారి వెంట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు, డీఈ శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చేవారు దాహార్తి తీర్చుకోవడానికి చలివేంద్రం ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బలరాంరెడ్డి, పోలీస్ సిబ్బంది, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

చిలుకూరు, ఏప్రిల్ 9: హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో పాతచిలుకూరులో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేసిన దాతలను స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో నాయకులు గరిణె శేషగిరిరావు, బెల్లంకొండ సైదులు, అచ్చయ్య, కమిటీ సభ్యులు కొండా ఉపేందర్, కనకయ్య, కాశయ్య, రవి, వీరస్వామి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల, ఏప్రిల్ 9 : మండలంలోని దిర్శించర్ల సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు నిర్వహిస్తున్నందున బుధవారం ఉదయం 7 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ పరిధిలోని తెలగరామయ్యగూడెం, నేరేడుచర్ల, ముకుందాపురం, పాలకవీడు మండలంలోని అలింగాపురం, పాలకవీడు, గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి, కల్మల్‌చెరువు, గానుగబండ, గరిడేపల్లి సబ్‌స్టేషన్లకు తాత్కాలికంగా విద్యు త్ సరఫరా నిలిపివేసి వేరే ఫీడర్ల నుంచి సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. మరమ్మతులు పూర్తయ్యే వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని, ఈ విషయాన్ని గమనించి వినియోగదారులు సహకరించాలని కోరారు.